క్లుప్తంగా

ఘనంగా బోనాల పండుగ


పూజలు చేస్తున్న దొంతి, భక్తులు

నర్సంపేట : నర్సంపేట కోర్టు వీధిలోని దుర్గామాత దేవి ఆలయంలో సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెండెం రామానంద్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పాలాయి శ్రీనివాస్, చింతల సాంబరెడ్డి, బత్తిని రాజేందర్, నూనె పద్మ, ఓర్సు తిరుపతి, మేరుగు సాంబయ్య, కౌన్సిలర్లు, పెండెం లక్ష్మి, ములుకల వినోదసాంబయ్య, ఓర్సు అంజలిఅశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



చెన్నారావుపేట : సోమావతి అమావాస్యను పురస్కరించుకొని భ్రమరాంభికా దేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు సాయిశాస్త్రి, గణేష్ శాస్త్రి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



రాయపర్తి : ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు తెలిపారు. సోమవారం నుంచి ఈనెల 31 వరకు నిర్వహించే డ్రైవింగ్ లైసెన్స్ మేళాను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పూస మధు, సర్పంచ్ గారె నర్సయ్య, సారంగం, అష్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు



రాయపర్తి : అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సోమవారం స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రిక్స్ యజమానిపై దాడి

నర్సంపేట రూరల్ : బ్రిక్స్ యజమానిపై దాడి చేయగా తీవ్రగాయాలైన సంఘటన నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్‌రోడ్డులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని ఓర్సు వెంకన్న మహబూబాబాద్ రోడ్డుకు లీజ్‌కు తీసుకొని బ్రిక్స్ వ్యాపారం చేస్తున్నాడు. తమ స్థలంలో బ్రిక్స్ వ్యాపారం చేస్తున్నావని ఓ వ్యక్తి వచ్చి గొడవకు దిగగా మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈదాడిలో ఓర్సు వెంకన్న తలకు తీవ్ర గాయంకావడంతో వెంటనే 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పరామర్శ

నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామ శివారు చక్రం తండాకు చెందిన అజ్మీరా కళమ్మ(45) మృతిచెందింది. కాగా సోమవారం నర్సంపేట నియోజకవర్గ నాయకుడు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి కళమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట యువకులు పాల్గొన్నారు.

'అధికారంలోకి రాగానే పర్మనెంట్ చేస్తాం'

ఆత్మకూరు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వెంటనే గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరింది. సోమవారం జాతీయరహదారిపై రాస్తారోకో చేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈసందర్భంగా వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా జీపీ కార్మికులు పనులు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, బయ్య తిరుపతి, జయపాల్‌రెడ్డి, సందీప్, జీపీ కార్మికులు తదితరులు ఉన్నారు.

కరెంటోళ్లకు కోపమొచ్చింది!

- స్టార్టర్లు, విద్యుత్ తీగలు స్వాధీనం
- రైతులపై అధికారుల కక్ష సాధింపు చర్య
- 2020లోనే కనెక్షన్ మంజూరు కోసం డీడీలు చెల్లించామని ఆందోళన



మంజూరు కోసం రైతులు చెల్లించిన డీడీలు


స్వాధీనం చేసుకున్న స్టార్టర్లు, విద్యుత్ తీగలు

వర్ధన్నపేట : దేశానికి వెన్నుముక రైతే అంటారు.. ఇంకా రైతేరాజు అని గొప్పలు చెబుతారు.. కానీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరుచూ మరమ్మతుకు గురికావడంతో తాము సాగుచేసుకుంటున్న నారుమడులు ఎండుతున్నాయని ఆందోళన చెందారు.. దీంతో విద్యుత్ అధికారులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని 'సాక్షి' కి తమ కష్టాలు వివరించడంతో సోమవారం 'విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బాగు చేయండి' అని రైతుల కష్టాలపై కథనం ప్రచురితమైంది.. దీంతో విద్యుత్ అధికారులకు కోపం వచ్చింది. వారికి విద్యుత్ కనెక్షన్లు లేవని వెంటనే సోమవారం కుమ్మరిగూడెం తండాకు వెళ్లి ఎస్ఎస్-63 ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని రైతులకు చెందిన స్టార్టర్లు, విద్యుత్ తీగలు స్వాధీనం చేసుకొని తీసుకెళ్లారు. తమపై విద్యుత్ అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కోసం తాము 2020సంవత్సరంలోనే డీడీలు చెల్లించి రశీదులు సైతం తీసుకున్నామని, అయినా తమ విద్యుత్ స్టార్టర్లు, తీగలు లాక్కుని పోవడం దారుణమని అన్నదాతలు మీడియా ఎదుట వాపోయారు. తాము నారు పోసుకుని ఉన్నామని తరుచూ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం, మరమ్మతులకు గురైనపుడు ఖర్చులు సైతం తమ వద్దనుంచే వసూలు చేస్తున్నారని తెలిపారు. అంతే కాక విద్యుత్ సిబ్బందికి మామూళ్లు సైతం ఇవ్వాలని, లేని పక్షంలో మరోమారు మరమ్మతులకు గురైతే వారు అటువైపు కన్నెత్తి చూడరని గిరిజన రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై విద్యుత్ ఏడీఈ, ఏఈల వివరణ కోసం ఫోన్‌లో ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నెక్కొండ మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల నాయకులు గుంటుక సోమయ్య, దొనిక సారంగపాణి, సాయిరెడ్డిపల్లి గ్రామ ఎంపీటీసీ బండారుపల్లి వినయ్‌కుమారిశ్రీనివాస్ పాల్గొన్నారు. దుగ్గొండి మండలం బంధంపల్లి, నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో తోకల నర్సింహారెడ్డి బానోత్ సారంగపాణి, ప్రవీణ్, ఎంపీటీసీ లక్ష్మిసామ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ రైతు, దళిత, ప్రజా సంఘాలు, పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వేరు వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అసంపూర్తిగా జీపీ భవనం

పట్టించుకోని అధికారులు, పాలకులు


స్లాబ్ వరకు నిర్మించిన జీపీ భవనం

ఖానాపురం : పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీలకు భవనాలు అవసరం. కొన్ని చోట్ల భవనాలు లేక, ఉన్నచోట్ల అరకొర వసతులతో భవనాలు ఉండి పాలక వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇందులో మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ కూడా ఒకటి. నూతన పంచాయతీ భవన నిర్మాణానికి గతంలో రూ.16లక్షలు మంజూరు అయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ భవనం స్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. ఆ తర్వాత నిధులు సరిపోకపోవడంతో మధ్యలోనే వదిలేయడంతో అసంపూర్తి నిర్మాణంతో దర్శనమిస్తుంది. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో భవనం పూర్తి కాకుండా మధ్యలోనే నిలిచిపోయింది. పంచాయతీ పాలకవర్గ సమావేశాలు జరిగే సమయంలో పాత భవనంలో ఇరుకు గదుల మధ్య సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అధికారులు స్పందించి నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయకపోవడం పట్ల గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణం పూర్తి కావాలంటే మరో రూ.11లక్షల వరకు ఖర్చు అవుతుందని, అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి సహకరించాలని సర్పంచ్ బూస రమఅశోక్‌యాదవ్ కోరుతున్నారు.

ఎస్సైకి సన్మానం

రాయపర్తి : శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్సై విజయ్‌కుమార్ కోరారు. బదిలీపై వచ్చిన ఎస్సైని పలువురు నాయకులు, సంఘాల నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మూనావత్ నర్సింహానాయక్, ఆకుల సురేందర్‌రావు, పూస మధు, సారంగం, సర్పంచ్ గారె నర్సయ్య, సుధాకర్‌రెడ్డి, ఐత కుమార్, ఎల్లస్వామి, లేతాకుల యాదవరెడ్డి, భాస్కర్, రవీందర్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా..


సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట : భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అందుకు నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాలని కోరారు. పార్టీ విజయం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వడ్డేపల్లి నర్సింహరాములు, నల్లబెల్లి సుదర్శన్, కట్కూరి దామోదర్‌రెడ్డి, ముత్తినేని వెంకటేశ్వర్లు, పెంచాల సతీష్, జూలూరి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మాఫీ చేయడంలో విఫలం


నల్లబెల్లి: రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దుగ్గొండి: బస్టాండ్ సెంటర్‌లో..

నల్లబెల్లి : రైతుల పంట రుణాలు మాఫీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని శనిగరం జాతీయ రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకుని కాంగ్రెస్ నాయకులతో చర్చించి విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇటీవల భారీ వర్షలతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని కోరారు. నాయకులు మాలోత్ రమేష్, శివారెడ్డి, వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మాలోత్ చరణ్ సింగ్, పెంతల కొంరారెడ్డి, పురుషోత్తం సురేష్, కుసుంబ రఘుపతి, కొండి అశోక్, కడుదూరి కట్టయ్య, జిల్లా మునేందర్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, జెట్టి రాంమూర్తి. మామిండ్ల రాజిరెడ్డి, గాదె సుదర్శన్, బత్తిని మల్లయ్య పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ధర్నా

దుగ్గొండి : తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుగ్గొండి బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపరిహారం ప్రకటించి నాలుగు నెలలు గడిచినా సాయం అందించలేదన్నారు. 24 గంటల పాటు కరెంట్ అని గొప్పలు చెబుతున్న పాలకులు ఇప్పటికైనా నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. దొంగ హామీలు ఇచ్చి అన్నదాతలను మోసం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, హింగే రామారావు, దంజ్యా నాయక్, మాదాసి సాంబయ్య, బుర్రి సునీత, కొల్లూరి రాజు, నర్సింహారెడ్డి, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, కొలిపాక బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారం తక్షణమే చెల్లించాలి

ఖానాపురం : అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లాల్ సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. పరిహారం చెల్లించడంలో తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు అందించాల్సిన పరిహారాన్ని విడుదల చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో


నల్లబెల్లి : సంఘీభావం తెలియజేస్తున్న మనోహర్


దుగ్గొండి: రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు


చెన్నారావుపేట: ఆందోళన చేస్తున్న కార్మికులు


రాయపర్తి: వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు


నెక్కొండ: అంబేడ్కర్ సెంటర్‌లో..


నర్సంపేట రూరల్: కార్మికుల రాస్తారోకో..

నర్సంపేట రూరల్ : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొమురయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రి సాగర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాలకృష్ణ, జీపీ కార్మికులు పున్నం ఆనంద్, రాజేశ్వర్, యాకుబ్, కృష్ణ, సదానందం, మహేందర్, చిన్న రమేష్, శ్రీశైలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

పర్వతగిరి : సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జీపీ కార్మికులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నకిరెకంటి రామచంద్రు, దొమ్మటి వెంకన్న, గొరారపు శ్రీకాంత్, ఇస్లావత్ వెంకన్న, మూలం సాగర్, గజ్జల మౌనిక, బానోత్ వెంకన్న, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన జీపీ కార్మికులు..

చెన్నారావుపేట : సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు చెన్నారావుపేట ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూడయ్య, సురేందర్, సురేష్, భాష, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటనతో కార్మికుల నిరసన

సంగెం : సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో జీపీ కార్మికులు భిక్షాటన చేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పోశాల రమేష్, గుగులోత్ సుమన్, దొనికెల వెంకటేశ్వర్లు, వల్లెం సుధన్‌రెడ్డి, జాటోత్ నరేందర్, మేడిది వెంకటేశ్వర్లు, బోనాల రాజు, దశరథం, చలపతి, రవి, కల్పన, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : తమ సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటం ఆపబోమని జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య తేల్చి చెప్పారు. సోమవారం మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గారె ఉపేందర్, శ్రీను, మహాత్మ, సంతోష్, రత్నాకర్, సంపత్, పద్మ, రాములు, ఎల్లయ్య, బాబు, రాజు, అఖిల్, రమ, బాలాజీ, మహేందర్, నరహరి, యాకయ్య, మల్లయ్య, వీరస్వామి, ఐత కోమల, నర్సమ్మ, జ్యోతి, యాకాంతం, మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : ప్రభుత్వం వెంటనే జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ.. అంబేడ్కర్ సెంటర్‌లో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. నాయకులు సాయిలు, వీరస్వామి, యాకయ్య, కిరణ్, కిషోర్, సతీష్, కర్ణాకర్, హైమ, రామనర్సమ్మ, శివరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై స్పందించాలి

నల్లబెల్లి : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన ప్రారంభించి సంఘీభావం తెలిపారు. అలాగే బయ్య కుమార్, బొడిగె సమ్మయ్య, ఇస్లావత్ రవి, పల్లె రవి, ఈర్ల రాజు, ఈర్ల పోశాలు సంఘీభావం తెలిపారు. సమ్మెలో మండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా, వెంకటేశ్వర్లు, రవి, తరుణ్, చక్రపాణి, బ్రహ్మయ్య, రవి, కుమారస్వామి, సాంబయ్య, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై జీపీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలోజేఏసీ మండల అధ్యక్షుడు కాసు యాకయ్య, కుమారస్వామి, భిక్షపతి, ఉస్మాన్, వెంకటమ్మ, యాకుబీ, వీరన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా జీపీ కార్మికులు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షుడు గాదం రాజాలు, పొన్నం రమేష్, మామునూరి యాకయ్య, భగవాన్‌రెడ్డి, రమేష్, బాబుమియా, మాదాసి సదయ్య, అబ్బోజు సాంబయ్య, సత్యం, సాంబరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.


ఖానాపురంలో..


సంగెంలో భిక్షాటన చేస్తున్న సిబ్బంది


పర్వతగిరిలో..

అమరుల ఆశయాలకు కృషి చేయాలి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లబెల్లి : కారంచేడు, చుండూరు దళిత అమరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల అసమానత నిర్మూలన పోరాట సమితి అఖిల భారత కన్వీనర్ బండారి లక్ష్మయ్య అన్నారు. కుల అసమానత నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో మండలంలోని రేలకుంట గ్రామంలో దళిత మృతవీరుల సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారంచేడు, చుండూరు దళిత మృతవీరుల సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుమిల్ల రాజు, విజేందర్, బత్తుల విజయ, జన్ను సాంబయ్య, అడ్డ రాజు, చక్రవర్తి, మోహనకృష్ణ, వెంకటయ్య, ప్రమోద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నల్లబెల్లి : మండలంలోని లెంకాలపల్లి శివారు అనుములోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనుముల రాజు సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాడు. రాజుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కష్టపడి పని చేసేవారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు గాదం రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



దామెర : బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంపేటకు చెందిన ముత్యాల వైకుంఠం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న వెంకట్రామ్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దామెర, ఆత్మకూర్ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలెపాక శ్రీనివాస్, కునమల్ల రవీందర్, జన్ను రాంచందర్, దుబాసి రాజేందర్, దామెర శంకర్, పుచ్చకాయల లింగారెడ్డి, ముత్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

ఆత్మకూరు : వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసగృహంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి సమస్యలున్నా వ్యవసాయ అధికారులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి క్లస్టర్‌లో రైతుల వివరాలు, సాగుచేస్తున్న పంటల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రాలలో పరిశీలనలు చేస్తు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏలు రవీందర్, సురేష్, ఏఓ యాదగిరి, ఏఈఓలు పాల్గొన్నారు.